క్లుప్తంగా

ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా



జరిమానా రశీదును అందజేస్తున్న శ్రీనివాస్

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగిస్తే జరిమానా తప్పదని ఖేడ్ మున్సిపల్ శానిటరీ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం సిబ్బందితో కలిసి పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. ఆయా దుకాణాదారులకు జరిమానా విధించి రశీదులు అందజేశారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

బైపాస్ రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులు పరిశీలిస్తున్న శంకర్

నారాయణఖేడ్: పట్టణ శివారులోని కరస్‌గుత్తిరోడ్డు నుంచి కృష్ణమందిర్, రాంమందిర్ కాలనీల గుండా కంగ్టి రోడ్డు వరకు నిర్మిస్తున్న ఫార్మేషన్ బైపాస్ రోడ్డు పనులను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి పరిశీలించారు. పలు ప్రాంతాల ప్రజలు పట్టణంలోకి రాకుండానే బైపాస్ రోడ్డు వెంబడి ప్రయాణించవచ్చన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయని తెలిపారు. పట్టణంలోని పలు కాలనీల రైతులు పొలాలకు వెళ్లడానికి రోడ్డు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

రోడ్డును బాగు చేయండి

సెంట్రల్ టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్

పటాన్‌చెరు టౌన్: సీసీ రోడ్డు పగలగొట్టి గుంత తీసి వదిలేయడం సరికాదని సెంట్రల్ టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీలో మంజీరా పైప్ లైన్‌లో మురికి నీరు వస్తుందని రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో వాహనదారులు, పాదచారులకు చాలా ఇబ్బందికరంగా మారిందని ఆరోపించారు. సోమవారం కాలనీవాసులతో కలిసి బైండ్లకుమార్ పగలగొట్టిన సీసీ రోడ్డును పరిశీలించి మాట్లాడారు. సీసీ రోడ్డుకు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



ఆస్పత్రి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వట్‌పల్లిలో రూ.1.30 కోట్లతో 30 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృషి చేపడుతున్న నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ పాటిల్, ఏఎంసీ డైరెక్టర్ నాగయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌ల అందజేత



కంప్యూటర్లను అందజేస్తున్న కోటేశ్వరరావు

రామచంద్రాపురం (పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాలకు సోమవారం వ్యాపారవేత్త కోటేశ్వరరావు ఆరు కంప్యూటర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం మరింత పెంచాలన్న లక్ష్యంతో తన వంతు బాధ్యతగా కంప్యూటర్లు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే కంప్యూటర్‌పై విద్యార్థులకు శిక్షణ అందిస్తే వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించకుంటే పెనాల్టీ తప్పదు

సంగారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత విద్యుత్ అందిస్తోంది. అయితే గతంలోని పాత బకాయిలు కొందరు లబ్ధిదారులు చెల్లించలేదని బకాయిలు వెంటనే చెల్లించాలని విద్యుత్ శాఖ డీఈ సురేందర్ రెడ్డి కోరారు. లేనిచో లేట్ పెనాల్టీ చార్జ్ వర్తిస్తుందని వినియోగదారులకు సూచించారు.





పిచ్చి మొక్కలతో నిండిపోయిన క్రీడా ప్రాంగణం

క్రీడా ప్రాంగణం ఇలా.. ఆడేదెలా?

గ్రామీణప్రాంత యువతలో క్రీడలపై ఆసక్తి ఉన్న వారికి సరైన ఆటస్థలం లేకపోవడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కానీ, అధికారుల నిర్లక్ష్యం.. నిర్వహణ లోపంతో క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. మండలంలోని జీర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని క్రీడా ప్రాంగణం పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయి, అడుగు పెట్టడానికి వీలు లేకుండా తయారయింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకుని వినియోగంలోకి తీసుకురావాలని క్రీడా అభిమానులు కోరుతున్నారు.

– ఝరాసంగం(జహీరాబాద్)

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, తదితరులు

- సమస్యల పరిష్కారానికి చర్యలు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి జోన్: ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ మేరకు 74 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

నష్టపరిహారం అందించాలి



నిమ్జ్ భూసేకరణలో భాగంగా నాకు ఉన్న 5 ఎకరాల అసైన్డ్ భూమిని 2016లో సేకరించారు. నాలుగు ఎకరాలకు సంబంధించి నష్టపరిహారం అందించారు. మరో ఎకరానికి సంబంధించి నష్టపరిహారం ఇవ్వలేదు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు చర్యలు తీసుకొని ఎకరా భూమికి నష్టపరిహారం అందించాలన్నారు.

– తలారి కిష్టయ్య. ఎల్గోయి, ఝరాసంగం

నాలా నుంచి తొలగించండి



వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మాకు ఉన్న వ్యవసాయ భూమి ధరణి వెబ్‌సైట్‌లో నాలాగా చూపిస్తుంది. నాలా నుంచి తొలగించాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.. ఇప్పటికైనా చర్యలు తీసుకొని నాలా నుంచి తొలగించండి.

– హీరు. అర్జున్‌నాయక్ తండా, జహీరాబాద్

కాలయాపన చేస్తున్నారు..



రెవెన్యూ రికార్డులో పట్టా భూమి ఖాతా నంబరు తప్పుగా నమోదయింది.నా భర్త మృతి చెందడంతో సర్వే నంబర్ సరిచేసి పట్టా మార్పిడి చేయాలని కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదు. కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్య పరిష్కరించడం లేదు. అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలి.

– తలారి సంగమ్మ. కలివేముల, కంది

కార్యదర్శులపై పని ఒత్తిడి తేవొద్దు



వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

పటాన్‌చెరు టౌన్: అదనపు విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు కొన్ని మినహాయింపులు కల్పించాలని సోమవారం ఎంపీడీఓ, ఎంపీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా దానిని నిర్వహించే క్రమంలో పంచాయతీ కార్యదర్శులు ముందుంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, వాటిని ఆన్‌లైన్ చేయించడం, వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం, ఇంటింటి నల్లా సర్వే, ఎల్ఆర్ఎస్ సర్వే, ఇటీవలే నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేలో కీలకమైన పాత్ర నిర్వహించి ఎన్యుమరేషన్ విధులు, డేటా ఎంట్రీ ఇలా ఎన్నో పనుల విజయవంతంగా చేశామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కవిత, జ్యోతి, సుభాష్, మౌనిక, రాజేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

పటాన్‌చెరు టౌన్: మహిళ అదృశ్యమైన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన చంద్రశేఖర్ పటాన్‌చెరు పరిధిలోని జేపీ కాలనీలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 8వ తేదీన చంద్రశేఖర్ భార్య అహల్య ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. స్థానికంగా తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు కోర్టు జరిమానా విధించిన ఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్ వివరాల ప్రకారం.. ఆదివారం నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపరచగా 14 మందికి ఒక్కొక్కరికి రూ. 2 వేలు జరిమానా, ఐదుగురికి రూ. 1500 చొప్పున జరిమానా విధించారు. మరో వ్యక్తికి వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

ముందస్తు అరెస్ట్

హత్నూర(సంగారెడ్డి): మాజీ సర్పంచుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని ముందస్తుగా సోమవారం ఉదయం అరెస్టు చేశారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పటాన్‌చెరు టౌన్: వేదికపై పూర్వ విద్యార్థులు



జహీరాబాద్ టౌన్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు జిల్లా పరిషత్ హైస్కూల్ 1971–1972 పదవ తరగతి బ్యాచ్‌కు సంబంధించిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో పూర్వ విద్యార్థులు కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందించారు. చాలా సంవత్సరాలు తర్వాత అందరూ ఒకే వేదికపై కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు తమతో పాటు చదువుకున్న కొంతమంది మిత్రులు చనిపోవడం బాధాకరమన్నారు. సమ్మేళనానికి విచ్చేసిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీఐ కేంద్రాల పరిశీలన

రాయికోడ్(అందోల్): రాయికోడ్ మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాలను రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. పత్తి కట్టెను వ్యవసాయ భూమిలో కాల్చకుండా దుక్కిలో కలపడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయాధికారి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

◆ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని రేజింతల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు విశ్రాంత ఉద్యోగి నర్సింహారావు కుల్‌కర్ణి, ఎంఈఓ మారుతి రాథోడ్‌తో కలసి సోమవారం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎంలు గురునాథ్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి ఉన్నారు.

◆ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంశీధర్ రెడ్డి

సంగారెడ్డి: తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి మండల అధ్యక్షుడిగా గెలుపొందిన వంశీధర్ రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్న శంకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ముందుగా సోనియా గాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సంగన్న, 12వ వార్డు కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, 10వ వార్డు కాంగ్రెస్ నాయకులు శైలేష్ రెడ్డి పాల్గొన్నారు .

◆ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా లాల్‌కుమార్ మాదిగ

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని ముర్కుంజాల్ గ్రామానికి చెందిన లాల్‌కుమార్‌ను తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఖేడ్ కన్వీనర్ అలిగె జీవన్ తెలిపారు. నూతన కమిటీ అధ్యక్ష ఎన్నికతో పాటు ఉపాధ్యక్షుడిగా సాయిలు, అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా యాదయ్య, కార్యదర్శులుగా గంగారాం, భాస్కర్, ఏసయ్య, మనోహర్‌ను ఎన్నుకున్నారు.

◆ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సోమవారం సత్యసాయి జయంతి సందర్భంగా నిర్వాహకులు కళాశాల విద్యార్థులకు 'ధనం శాశ్వతం కాదు మానవ విలువలు పెంపొందించుకోవడం శాశ్వతం' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

◆ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలో పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ కపూర్, పీటర్, రాంజీ, శాంతమ్మ, నవీన్‌గౌడ్, సంపత్ గౌడ్, మహిపాల్ గౌడ్, ప్రీతిగౌడ్ పాల్గొన్నారు.

పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్



ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు



చెక్కులు అందజేస్తున్న ఏఎంసీ చైర్ పర్సన్ లక్ష్మి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: సీఎం సహాయనిధి పేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని జేపీ కాలనీకి చెందిన గంగాధర్‌రెడ్డి, కుమారుడు సాయికిరణ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ద్వారా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో రూ.2 లక్షల 50వేల ఎల్ఓసీ అనుమతి పత్రం మంజూరైంది. సోమవారం ఎమ్మెల్యే బాధిత బాలుడి తండ్రికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు యాదగిరియాదవ్, దేవానంద్, సుధాకర్‌రెడ్డి, అంతిరెడ్డి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను మాజీ ఎంపీపీ రాంరెడ్డి, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. సోమవారం ఎంపీపీ సమావేశ మందిరంలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రసూల్‌పటేల్ పాల్గొన్నారు.

పేదలకు అండగా..

వట్‌పల్లి(అందోల్): పేదలకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందని వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి అన్నారు. సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి, యువజన విభాగం అధ్యక్షుడు వెంకట్ పాటిల్, ఏఎంసీ డైరెక్టర్ దిగంబర్‌రావు, ఖాజా పాల్గొన్నారు.

సిద్ధివినాయకుడి సన్నిధిలో ఎంపీ



పూజలు చేస్తున్న ఎంపీ, కుటుంబ సభ్యులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని రేజింతల్ గ్రామశివారులో స్వయంభూగా వెలసిన సిద్ధివినాయకుడిని సోమవారం జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ కుటుంబ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, అతని భార్య ఉమాదేవి , కూతురు శివాని ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంపీ వెంట నాయకులు, ప్రజాప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, చంద్రప్ప, శ్రీనివాస్‌రెడ్డి, గౌసోద్దీన్, తిరుపతిరెడ్డి, సిద్ధిలింగయ్యస్వామి, రఫీయొద్దీన్, రత్నం, సామేల్, అబ్బాస్ ఉన్నారు.

హామీలు అమలు కావడం లేదు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్

సంగారెడ్డి రూరల్ : కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్ ముందు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు నిరసనలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆదాని విషయంలో గల్లీ కాంగ్రెస్ ఒకలా ఢిల్లీ కాంగ్రెస్ మరోకలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అసంతప్తిగా ఉన్నారని తెలిపారు. అమలు కాని హామీలన్నీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ కు హామీలు అమలయ్యేంతవరకు వేటాడుతామని హెచ్చరించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పస్తాపూర ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే మాణిక్‌రావులు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 445, మొగుడంపల్లి మండలంలోని 134, న్యాల్‌కల్ మండలంలోని 117, కోహీర్ మండలంలోని 165, ఝరాసంగం మండలంలో 130 .. నియోజకవర్గంలోని 991 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఆర్డీఓ రాంరెడ్డి, తహసీల్దార్ రవీందర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సోనియా జన్మదిన వేడుకలు



పటాన్‌చెరు టౌన్: జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో..



నారాయణఖేడ్‌లో..



కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



రామచంద్రాపురంలో..



మునిపల్లి చౌరస్తాలో..

సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు.. ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల కలను నెరవేర్చిన సోనియాగాంధీకే దక్కుతుందని కొనియాడారు.

ప్రభుత్వ పథకాలతో లబ్ధి



చెక్కు అందజేస్తున్న అపర్ణపాటిల్, కమిషనర్

సదాశివపేట(సంగారెడ్డి):పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణపాటిల్ పేర్కొన్నారు. సోమవారం ప్రజాపాలన ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నాలుగు స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.70 లక్షల చెక్కు,, 10 మంది విధి వ్యాపారులకు రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు ఏర్పాటు చేసిన తినుబండారాల స్టాల్స్ అందరిని ఆకర్శించాయి.